ముగిసిన కొర్రాజుల జాతర

జాతరలో పాల్గొని పూజలు చేస్తున్న భక్తులు

చర్ల, మే 24: మండలంలోని ఆర్ కొత్తగూడెంలో ఐదు రోజులుగా జరుగుతున్న నాయకపోడు తెగకు చెందిన గిరిజనుల ఇలవేల్పు కొర్రాజులు జాతర శుక్రవారం ముగిసింది. గిరిజన సాంప్రదాయం ప్రకారం కొర్రాజులు ను గంగాస్నానం చేయించి గద్దెకు తీసుకొచ్చారు. కొర్రాజులు జాతర(కొలుపు)లో గిరిజనులు, గిరిజనేతర భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. చివరిరోజు భక్తులు నిప్పులగుండం తొక్కి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు ముప్పిడి సోమరాజు, కాపుల కృష్ణార్జునరావు, జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న ఏపీ మాజీ మంత్రి వెల్లంపల్లి

రామయ్య సన్నిధిలో మాజీ మంత్రి శ్రీనివాసరావు

భద్రాచలం, మే 24: భద్రాచలం సీతారామచంద్రస్వామిని ఏపీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. తొలుత ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారమ్మ సన్నిధి, భద్రుని కోవెల, ఆంజనేయస్వామిని దర్శించుకొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట చారుగుళ్ల గిరి, చిరునోముల నగేశ్, పోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచరూరల్, మే 24 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం ఘనంగా జరిపారు. ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు చేసి పుసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు.

టూరిజం శాఖ ఆధ్వర్యంలో పర్ణశాలలో అభివృద్ధి పనులు

పర్ణశాల, మే 24: ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ఆలయానికి గత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రసాద పథకం కింద రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో టూరిజం శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల నుంచి పర్ణశాలలో పలు అభివృద్ధి పనులను చేపట్టారు. దేవాలయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రెండు ఎకరాల భూమిని పర్ణశాల ఆలయానికి కేటాయించారు. ఈ భూమిని గత మార్చి నెలలో దేవాదాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ అయ్యర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పర్ణశాల సందర్శించి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రెండెకరాల భూమిలో యాత్రికుల కోసం రూ.3.70 కోట్లతో అన్ని వసతులతో భవనాన్ని నిర్మాణం చేపట్టారు. అదే విధంగా నారబీరెల ప్రాంతం వద్ద సీతవాగుపై చిన్న బ్రిడ్జి, మరుగుదొడ్లు, నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Kothagudem Branch** Rep. by its Branch it is stated that **Mannem Venkateshwara Rao @ mannem Venkateswarlu,** S/o Laxmaiah, Aged : 39 years; occ: Daily Labor, R/o: H.No.3-1-137/1A, Hanuman Basthi, Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building in a plinth area of 400 Sq.feet in the house site of an extent of 199.1 Sq.yards, in Sy.No. 143 bearing H.No. 3-1-137/1A, Hanuman Basthi, Kothagudem town and mandal, Bhadradri Kothagudem district bounded by: **North :** CC Road, **South :** K.Komaraiah, **East :** CC Road, **West :** K.Nageswara Rao.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Kothagudem Dt: 24-05-2024 Cell: 9849246278

NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Bhadrachalam Branch Manager** Rep. by its Branch it is stated that **Smt. Degala Neeraja,** W/o Tiramala Rao, Aged : 35 years; occ: House wife, R/o: H.No. 8-142, Gowthamipuram, Burgampad Town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against her property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant place of 242.67 Sq.yards relating to H.No. 8-160/1 situated at Burgampad Village, Grampanchayath and Mandal, Bhadradri Kothagudem district and SRo Burgampad bounded by: **East :** Grampanchayath Road, **West :** Place of Thalluri Vasantha Rao, **Nirth :** 50 feet width PWD Road, **South :** House of Sk. Jani Babu.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Kothagudem Dt: 24-05-2024 Cell: 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

• I, **MOHAMMED MUJAHED,** S/o. MOHAMMED JAHANGIR, R/o. H.No. 9-6-36, KASBA BAZAR, KHAMMAM-507001. T.S. HAVE CHANGED MY NAME AS **MOHAMMAD MUJAHED,** HENCEFORTH I SHALL BE CALLED AS **MOHAMMAD MUJAHED** FOR ALL PURPOSES.
NT KMM -

• I, **REZWANA PARWEN,** W/o. MOHAMMAD MUJAHED, R/o. H.No. 9-6-36, KASBA BAZAR, KHAMMAM-507001. T.S. HAVE CHANGED MY NAME AS **MOHAMMAD RIZWANA PARVEEN** HENCEFORTH, I SHALL BE CALLED AS **MOHAMMAD RIZWANA PARVEEN** FOR ALL PURPOSES.
NT KMM -

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

రావెళ్ళ శ్రీవిద్య, D/o. **రావెళ్ళ మాధవరావు,** నివాసం : ఇ.నెం. 15-8-846/1, శ్రీనగర్ కాలనీ, రోటరీనగర్, శ్రీ వెంకటేశ్వర నిలయం, ఖానాపురం హవేలి, ఖమ్మం జిల్లా అను నేను పాత బస్టాండ్ నుండి స్టేషన్ రోడ్డువెళ్లుదారిగా హర్షమద్యలో ఒరిజినల్ రిజిస్టేషన్ డాక్యుమెంట్స్ (**డాక్యుమెంట్ నెం. 23002/2006**) పోయినది. దొరికినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Cell: 9666980061

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసేవారికి బుద్ధి చెప్పాలి

ములకలపల్లి: ప్రచారం చేస్తున్న మెచ్చా నాగేశ్వరరావు, కొత్తగూడెం అర్బన్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సారపాక: ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

రామవరం, మే 24 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసేవారికి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నాయకుడు సంకుబాపన అనుదీప్ అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ పంచాయతీలో గ్రాడ్యుయేట్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. తీన్మార్ మల్లన్నకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, మంద జయరాజు, ఉమర్, మున్వర్, ప్రదీప్, శ్రీకాంత్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ పార్కులో..

లక్ష్మీదేవిపల్లి, మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. మాజీ మంత్రి వనమా ఆదేశాల మేరకు స్థానిక ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద ఉన్న సెంట్రల్ పార్కులో గ్రాడ్యుయేట్ వాకర్స్‌ని కలిసి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, అన్వర్‌పాషా, జక్కుల సుందర్‌రావు, శేషాద్రి వినోద్, మాజీ సర్పంచ్‌లు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, చిర్ర వెంకన్న, చిన్న శ్రీను, నక్క మధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

2వ వార్డులో..

కొత్తగూడెం అర్బన్, మే 24 : ఈ నెల 27వ తేదీన జరిగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం 2వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు.

చర్ల: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మణుగూరు టౌన్: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

కొత్తగూడెం అర్బన్, మే 24 : ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ బాధ్యులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, గ్రంథాలయ కార్యదర్శి మహ్మద్ సాధిక్‌పాషా, న్యాయవాదులు జనపరెడ్డి గోపీకృష్ణ, జీకే అన్నపూర్ణ, పద్మనాభరావు, గడిదేశి కాంతయ్య, ఉప్పు శెట్టి సునీల్, దొడ్డ సాఅమంత్, సంతోష్ సాహు, షేక్ అంకుష్ పాషా, ధరావత్ రాధాకృష్ణ, అఖిల్ పాల్గొన్నారు. 28వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, నాగేందర్, హైమద్, శ్రీధర్ ఇంటింటి ప్రచారం చేశారు.

చర్లలో..

చర్ల, మే 24: నిరుద్యోగుల తరపున పోరాడేందుకు ఏనుగుల రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి పంపేందుకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని ఆర్ కొత్తగూడెంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తుర్రం రవికుమార్, గొర్ల రాజబాబు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి, మే 24: పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాల ని కోరుతూ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు మోరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు, సున్నం బాబురావు, బండి కొమరయ్య, పుష్పాల చందర్రావు, హనుమంత్ పాల్గొన్నారు.

మణుగూరు టౌన్‌లో..

మణుగూరు టౌన్, మే 24: రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ సభ్యుడు పోశం నర్సింహారావు శుక్రవారం కూనవరం పంచాయతీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు ముత్యంబాబు, ఏనిక ప్రసాద్, తాటి సరిత, కాటబోయిన సుజాత, రామసహాయం వెంకటరెడ్డి, మడి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, మే 24: రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం గానుగపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. దారా వెంకటేశ్వరరావు(దారా బాబు), మేడా మోహన్‌రావు, నరకుళ్ల వాసు, చాలపమడుగు రామరాజు, ఉగ్గం శ్రీను, కేళోత్ శ్రీను పాల్గొన్నారు.

సారపాకలో..

సారపాక, మే 24: సారపాకలోని ముత్యాలంపేట ఏరియాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. కొనకంచి శ్రీను, లక్ష్మీచైతన్యరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, పంగి సురేష్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, మే 24: మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. నారం రాజశేఖర్, నారం కిషోర్, ప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, మే 24: బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఇల్లెందు మండలం పోలారం, కొమరారం పంచాయతీల్లో ప్రచారం చేశారు.

ఆస్ట్రేలియా పర్యటనకు రండి.. సింగరేణి అధికారులకు ఆహ్వానం

సింగరేణి డైరెక్టర్లతో ఆస్ట్రేలియా ప్రతినిధి డెనిస్‌ఈటెన్

కొత్తగూడెం సింగరేణి, మే 24 : ఆస్ట్రేలియా దేశంలో బొగ్గు రంగంలో అమలవుతున్న సాంకేతికత, వ్యాపార అవకాశాలను తెలుసుకోవడానికి, మైనింగ్ రక్షణ సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానాన్ని పరస్పరం సహాయం అందించుకోవడానికి ఆస్ట్రేలియా పర్యటనకు రావాలని ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సింగరేణి డైరెక్టర్లు, అధికారులను ఆహ్వానించారు. సింగరేణిలో రానున్న ఐదేళ్లలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాన్ని సహకారం అందించే విషయంలో ఆమె సంస్థ డైరెక్టర్లతో శుక్రవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో భేటీ అయ్యారు. డైరెక్టర్(పా) ఎన్‌పీకే శ్రీనివాస్, డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావులతోపాటు జీఎంలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేని సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డుల ఉత్పత్తి, రవాణా టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జీఎం(ఆర్‌అండ్ డీ) సుభాని, జీఎం(సీపీపీ) రవికుమార్, జీఎం(సేఫ్టీ) గురవయ్య, జీఎం(ఎస్‌అండ్ఎ) సుబ్బారావు, జీఎం సోలార్ జానకీరాం, జీఎం ట్రాన్స్‌పోర్టు జగన్‌మోహన్, జీఎం ఈండ్ఎం డీవీఎస్ సూర్యానారయణరాజు, కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు, జీఎం ఐటీ రాంకుమార్‌రావు, ఇతర జీఎంలు పాల్గొన్నారు.

సీఎండీతో ఆస్ట్రేలియా అధికారి భేటీ

కొత్తగూడెం సింగరేణి, మే 24 : సింగరేణి సంస్థలో ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్ ఇన్వెస్టిమెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సంస్థ సీఎండీ ఎన్.బలరాంతో హైదరాబాద్ సింగరేణి భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత ఈ ఏడాది సాధించిన రికార్డు, ఉత్పత్తి రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటు వివరించారు. నవంబర్‌లో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ వివరించారు. మైనింగ్‌రంగంలో నూతన సాంకేతికతపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆస్ట్రేలియా కమిషనర్‌తోపాటు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ దస్త్రాల పాల్గొన్నారు.

పద్మావతి ఖనిని సందర్శించిన ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్

రామవరం, మే 24 : ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్, మిత్ర బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి కొత్తగూడెం ఏరియా పద్మావతి ఖనిని శుక్రవారం సందర్శించారు. సింగరేణి సంస్థలో భవిష్యత్‌లో మరింతగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధునాతన సాంకేతిక మైనింగ్ పరిజ్ఞానం వినియోగించడంలో భాగంగా వారు సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. వీరికి ఏరియా జీఎం శాలెం రాజు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీపీకే 5 ఏజెంట్ రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్ రామకృష్ణ దస్త్రాల, డైరెక్టర్ అండ్ ఇండియా రిప్రజెంటేటివ్ మనీష్ భట్టి, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

టేకులపల్లి ఎంపీపీగా బానోత్ మౌనిక

ఎంపీపీ మౌనికతో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీటీసీలు

టేకులపల్లి, మే 24: టేకులపల్లి ఎంపీపీగా బానోత్ మౌనిక ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నికను ఎన్నికల అధికారి వాసవీరాణి నిర్వహించారు. మొత్తం 14మంది ఎంపీటీసీ సభ్యులకుగాను 11మంది హాజరయ్యారు ఎంపీపీగా బానోత్ మౌనిక పేరును బద్దుతండా ఎంపీటీసీ ఊకే రామకృష్ణ ప్రతిపాదించారు. కొప్పురాయి, సులానగర్ ఎంపీటీసీ సభ్యులు చింత శాంతకుమారి, ఉండేటి ప్రసాద్ బలపరిచారు. హాజరైన సభ్యులంతా ఆమోదం తెలిపారు. దీంతో బానోత్ మౌనిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించి, ఆమెతో ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఎంపీపీను ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించి, శాలువా కప్పి సన్మానించారు. ఎంపీడీవో రవీంద్రరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇల్లెందు వైస్ ఎంపీపీగా రామ మహేష్..

ఇల్లెందు రూరల్, మే 24: ఇల్లెందు వైస్ ఎంపీపీగా మండల రామ మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికను ఎన్నికల అధికారి రామకృష్ణ (పంచాయతీరాజ్ డీఈ) నిర్వహించారు. మొత్తం 16మంది సభ్యులకుగాను ఒకరిపై అనర్హత వేటు పడింది. మిగిలిన 15 మందిలో 11 మంది హాజయ్యారు. వైఎస్ ఎంపీపీగా మండల రామమహేష్ పేరును ఎంపీపీ చీమల నాగరత్నమ్మ ప్రతిపాదించగా, ఎంపీటీసీ సభ్యుడు కోరం సురేందర్ బలపరిచారు. ఒక్కటే నామినేషన్ దాఖలవడంతో వైస్ ఎంపీపీగా రామ మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు.

అశ్వాపురం వైస్ ఎంపీపీగా రామకృష్ణ..

అశ్వాపురం, మే 24: అశ్వాపురం వైస్ ఎంపీపీగా మల్లెలమడుగు ఎంపీటీసీ సభ్యుడు బేతం రామకృష్ణ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వెంటనే ప్ర మాణ స్వీకారం చేశారు. ఆయనను ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ స భ్యుల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్ అభినందించారు.

తప్పడు పత్రాలను సమర్పించవద్దు

ఇల్లెందు రూరల్, మే 24: సింగరేణి అధికారులు, ఉద్యోగులు ఐటీ రిటర్న్ దాఖలు చేసేటప్పుడు తప్పుడు పత్రాలను సమర్పించవద్దని, సమస్యలు తెచ్చుకోవద్దని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో కోరారు. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్‌లను నిబంధనల మేరకే దాఖలు చేయాలని పేర్కొన్నారు. చెల్లించిన ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు/తగ్గింపులు/తిరిగి చెల్లింపుల కోసం కొందరు తప్పుడు పత్రాలను సమర్పించినట్లుగా ఆదాయపు పన్ను శాఖ అధికారులు తమ దృష్టికి తెచ్చినట్లు వెల్లడించారు. కైములు సరిగ్గా లేనట్లయితే ఐటీ శాఖ చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని, భారీగా జరిమానా విధిస్తుందని హెచ్చరించారు.

నేడు పెళ్లి.. అమ్మాయి అదృశ్యం

అశ్వారావుపేట, మే 24: ఆమెకు పెళ్లి కుదిరింది. రెండు కుటుంబాల పెద్దలు వివాహ ఏర్పాట్లు చేశారు. ఇంతలోనే, పెళ్లికి సరిగ్గా ఒక రోజు ముందు.. ఆ అమ్మాయి అదృశ్యమైంది. ఏఎస్సై యాకూబ్ అలీ తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన 20 ఏళ్ల యువతికి ఈ నెల 25న (శనివారం) వివాహం జరగాల్సి ఉంది. రెండు కుటుంబాల పెద్దలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాబోయే పెళ్లి కూతురి తల్లిదండ్రులు.. తమ బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు ఆహ్వాన పత్రికలు పంచేందుకు గురువారం బయటకు వెళ్లారు. వారు సాయంత్రం ఇంటికి తిరిగొచ్చేసరికి కూతురు (కాబోయే పెళ్లి కూతురు) కనిపించలేదు. ఆచూకీ కోసం ఆరా తీసినప్పటికీ ఫలితం కనిపించలేదు. దీంతో, పోలీసులకు ఆ యువతి తండ్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది. దర్యాప్తు సాగుతున్నది.

ముమ్మరంగా ఇటుకబట్టీల తనిఖీ

అనుమతులు లేని 40మందికి నోటీసులు

భద్రాద్రి కొత్తగూడెం, మే 24 (నమస్తేతెలంగాణ) : అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇటుకబట్టీలపై మైనింగ్ అధికారులు కొరఢా ఝుళిపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన మైనింగ్ అధికారి దినేష్ తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. దీంతో సిబ్బంది గత రెండ్రోజులుగా జిల్లాలో ఉన్న ఇటుకబట్టీలను ముమ్మరంగా తనిఖీ చేశారు. మణుగూరు, పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, దుమ్ముగూడెం, అశ్వారావుపేట మండలాల పరిధిలో అక్రమంగా మట్టి తోలకాలు జరిపి ఇటుకబట్టీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అనుమతి లేనివారికి 40మందికి నోటీసులు జారీ చేశారు. ఇటుకబట్టి నిర్వహించే వారు అనుమతులు తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో నాలా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మైనింగ్ ఏడీ దినేష్ సూచించారు. అనుమతులు లేకుండా ఇటుకబట్టీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ పనుల్లో కాంగ్రెస్ జోక్యాన్ని నివారించాలి

పినపాక , మే 24: మండలంలో జరుగుతున్న ప్రభుత్వ పనుల్లో కాంగ్రెస్ నాయకుల జోక్యాన్ని నివారించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం బీఆర్ఎస్ స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈబయ్యారం పంచాయతీలో ఉపాధి హామీ పథకం మేట్‌గా పనిచేస్తున్న బూర రజినిని తొలగించాలంటూ ఈజీఎస్ అధికారులపై కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తెచ్చారని, ఆమెతోపాటు భర్త రమేష్‌ను అవమానించారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో ఆమెను అధికారులు ఎంపీడీవో కార్యాలయానికి పిలిపించి విచారించారని చెప్పారు. ఆ సమయంలో అక్కడ కాంగ్రెస్ నాయకులున్నారని చెప్పారు. ఇవన్నీ తట్టుకోలేని రజిని, పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించిందని వివరించారు. రజిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. బీఆర్ఎస్ నాయకులు భవానీశంకర్, భద్రయ్య, రవివర్మ, కొండేరు రాము, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

27 లోగా రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

దుమ్ముగూడెం, మే 24: మండలంలోని దుమ్ముగూడెం సొసైటీ నుంచి రుణాలు తీసుకున్న రైతులు రూ.2లక్షల రైతు రుణమాఫీ కోసం ఈ నెల 27వ తేదీ లోపు ఈ-కైవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని దుమ్ముగూడెం సొసైటీ సీఈవో ముత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పట్టాపాస్‌బుక్ జిరాక్స్, డీసీసీబీ అకౌంట్ జిరాక్స్, ఫోన్‌నెంబర్ తదితర వివరాలతో పాటు జిరాక్స్ కాపీలను కార్యాలయంలో 27వ తేదీన అందజేయాలని కోరారు.

విద్యార్థిని మృతిపై విచారణకు డిమాండ్

మణుగూరు టౌన్, మే 24: భద్రాచలంలోని పారా మెడికల్ కాలేజీ విద్యార్థిని కారుణ్య అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించాలని, కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల యువజన నాయకులు హర్ష నాయుడు, గుర్రం సృజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ స్థానిక కార